## క్లుప్తంగా

### నేడు వైఎస్సార్‌సీపీ నేతలతో సమావేశం

జి.మాడుగుల: మండల వైఎస్సార్‌సీపీ సమావేశాన్ని గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండంనాయుడు తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, అరకు పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని డాక్టర్ గుమ్మా తనుజారాణి, పాడేరు నియోజకవర్గ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు, నియోజకవర్గ పరిశీలకులు కాకర్ల శ్రీకాంత్ రాజు, పీలా వెంకటలక్ష్మి హాజరవుతారన్నారు. వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, పార్టీ ప్రజాప్రతినిధులు, జెసీఎస్ కన్వీనర్లు, వివిధ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొవాలని ఆయన కోరారు.

### ఖాతాదారులకు మెరుగైన సేవలు

కొయ్యూరు: గ్రామీణ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని ఏపీజీవీ బ్యాంకు మేనేజర్ సతీష్‌కుమార్ కోరారు. రాజేంద్రపాలెంలో బుధవారం బ్యాంకు మిత్ర సత్యనారాయణకు బ్యాంకు పుస్తకాలు వివరాలు ముద్రించే ప్రింటర్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు సేవలు విస్తరిస్తున్నాయన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నామన్నారు. ఐరిక్స్ రాష్ట్ర ఇన్‌చార్జి చిరంజీవి, ఫానల్ మేనేజర్ నాగేశ్వరరావు, క్యాషియర్ మురళీకృష్ణ, సీఎస్‌పీలు భాస్కర్, రవి, సోములమ్మ తదితరులు పాల్గొన్నారు.

### మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు



మైనర్ల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న సీఐ సన్యాసినాయుడు

హుకుంపేట: మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ సన్యాసినాయుడు హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో వాహనాలు నడుపుతున్న మైనర్ల తల్లిదండ్రులకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. మైనర్లు వాహనాల నడపడం చట్టరీత్యా నేరమన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. ఇకపై మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని సీఐ సన్యాసినాయుడు హెచ్చరించారు.

### ఘనంగా గంగదేవత ఉత్సవాలు

జి.మాడుగుల: మండలంలో సొలభం గ్రామంలో గంగదేవత ఉత్సవాలు గిరిజన సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ప్రతీ సంవత్సరం మార్చి నెలలో ఈ పండుగ నిర్వహించటం అనవాయితీ వస్తుంది. గిరిజన ప్రాంతాల్లో సకాలంలో వర్షాలు కురవాలని, ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గిరిజనులు గంగదేవత పండుగ ఘనంగా జరుపుతారు. ఇందులో భాగంగానే ఆదివారం నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు పలు గ్రామాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారికి పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాల్లో డప్పు వాయిద్యా నడుమ గిరిజన థింసా నృత్యాలు, కొలాటాలు, గిరిజన సంప్రదాయ ఆయుధాలు, కర్రలు, డమ్మీ కత్తులు వంటి వాటితో నృత్యాలతో సందడి చేశారు. ఈ పండుగ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

### ఐటీడీఏ పీవోకు వినతి

రంపచోడవరం : డివిజన్ ఏడు మండలాల్లో పనిచేస్తున్న మండల సమాఖ్య క్లస్టర్ కో-ఆర్డినేటర్లు సరెండర్ చేయడంపై రంపచోడవరం వెలుగు కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన చేశారు. ఏజెన్సీలో మొత్తం 39 మంది సీసీలుగా పనిచేస్తున్నామని మా విధులను బాధ్యాతాయుతంగా నిర్వర్తించుమన్నామన్నారు. తమ సమస్యలపై ఐటీడీఏ పీఓను కలిసి ఎంఎస్‌సీసీ, సీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వెలుగు సీసీలు కోరారు.

### వైభవంగా మరిడిమాంబ విగ్రహ ప్రతిష్ట

అనకాపల్లి: దిబ్బపాలెంలో బుధవారం మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. మరిడిమాంబ దివ్యయంత్ర, శిఖర ప్రతిష్ట, అమ్మవారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవాన్ని వేదపండితులు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.



# అభివృద్ధి పథంలో పద్మాపురం

- సచివాలయ వ్యవస్థతో తీరిన కష్టాలు
- సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారుల ఆనందం



పద్మాపురం సచివాలయ భవనం



యండపల్లివలసలో పంచాయతీ కార్యాలయం

ఊరు మారింది

అరకులోయటౌన్: జగనన్న ప్రభుత్వం ఏర్పడిన తరువాత గిరిపుత్రుల కష్టాలు తీరాయి. ఇంటి వద్దకే అన్ని సంక్షేమ పథకాలు అందుతుండడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో కష్టా పడ్డామని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భాద్యతలు చేపట్టిన తరువాత తమ కష్టాలు తీరాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో అరకొర సేవలతో నానా అవస్థలు పడేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలందుతున్నాయి. గతంలో మండల కేంద్రానికి వెళ్లి వ్యయ ప్రయాసాలతో పనులు చేయించుకునేందుకు నానా తంటాలు పడేవారు. ప్రస్తుతం సచివాలయ వ్యవస్థ ద్వారా గాత్రమంలోనే అన్ని రకాల సేవలు పొందుతున్నారు. ఇన్ని రకాలుగా మేలు చేసిన జగనన్న మళ్లీ సీఎం కావాలని గిరిజనులు కోరుతున్నారు.

**సేవల నిలయం.. గ్రామ సచివాలయం**

సమస్త సేవల నిలయంగా, ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సంక్షేమాన్ని అందించే దీపికగా ప్రభుత్వ సేవలను అందిస్తూ సచివాలయ వ్యవస్థ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2020లో తూర్పుగోదావరి జిల్లాలో సచివాలయ వ్యవస్థను ప్రారంభించారు. ప్రభుత్వ సమస్త సేవలన్నీ ప్రజల చెంతకు అందుతోంది. దీంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి సచివాలయ సిబ్బంది ప్రజల చేత శభాష్ అనిపించుకుంటున్నారు.

**అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల నిధులు**

మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీలో గతంలో చాలిచాలని పురాతన భవనంలో పంచాయతీ కార్యాలయం నిర్వహణ జరిగేది. జగనన్న ప్రభుత్వం ఏర్పడిన తరువాత మేజర్ పంచాయతీ అయిన పద్మాపురానికి రెండు సచివాయ భవనాలు మంజూరు చేశారు. రూ.65 లక్షలు వెచ్చించి భవనాలు నిర్మించి ఎటువంటి ఇబ్బంది తేకుండా చర్యలు చేపట్టారు. యండపల్లివలసలోని పాత పంచాయతీ కార్యలయాన్ని తొలగించి రూ. 20 లక్షలతో కొత్త భవనాన్ని నిర్మించారు. అంతే కాకుండా రూ. 45 లక్షలు వెచ్చించి కేజీబీపీ పాఠశాల పక్కన మరో సచివాలయ భవనాన్ని నిర్మించి సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజలకు అన్ని రకాల సేవలు అందిస్తున్నారు.

**పద్మాపురం పంచాయతీలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు మంజూరైన నగదు :**

| పథకం | లబ్ధిదారులు | జమ అయిన సొమ్ము |
|---|---|---|
| • జగనన్న విద్యాదీవెన | 114 | రూ. 32,78,886 |
| • జగనన్న వసతి దీవెన | 73 | రూ.12,86,074 |
| • రైతు భరోసా | 270 | రూ. 20 ,9,400 |
| • వైఎస్సార్ పెన్షన్ | 273 | రూ.2,66,92,000 |
| • వైఎస్సార్ చేయుత | 174 | రూ.49, 12, 500 |
| • వైఎస్సార్ ఆసరా | 256 | రూ.42,10,680 |
| • వైఎస్సార్ సున్నావడ్డీ (ఎస్హెచ్‌జీలు) | 388 | రూ. 3,10,51 |
| • వైఎస్సార్ ఆరోగ్య శ్రీ | 62 | రూ. 20,63,762 |
| • వైఎస్సార్ వాహనమిత్ర | 17 | రూ. 5,30,000 |
| • కోవిడ్ సహాయం | 536 | రూ.5,36,000 |
| • జగనన్న తోడు | 34 మంది | రూ.13,00,198 |
| • జగనన్న విద్యా కానుక | 173 | రూ.12,28,646 |

**జగనన్నకు రుణపడి ఉంటాను**

నేను ట్యాక్సీ నడుపుకోని నా కుటుంబాన్నిపోషించుకుంటున్నాను. గత ప్రభుత్వాలు ఎన్నడూ ఇవ్వని విధంగా జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రతీ ఏటా రైతు భరోసా పథకం ద్వారా రూ. 13,500వేలు చొప్పున ఇప్పటి వరకు రూ. 67,500లు నా బ్యాంక్ ఖాతాలో జమ అయింది. జగనన్నకు రుణపడి ఉంటాను. మళ్లీ ముఖ్యమంత్రి జగనన్న రావాలి.

– షరీఫ్, యండపల్లివలస, పద్మాపురం పంచాయతీ

**ఆనందంగా ఉంది**

సచివాలయ వ్యవస్థ ఏర్పడిన తరువాత ప్రభుత్వ సేవలన్నీ చెంతకే చేరుతునానయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏ పనికైనా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. రోజుల తరబడి నిరీక్షంచిన ఫలతం ఉండేది కావు. జగనన్న పాలనలో గ్రామ సచివాలయాల ద్వారా ఇంటికే పథకాలు చేరుతున్నాయి. చాలా ఆనందంగా ఉంది.

– గాసి, పంచాయతీ, అరకులోయ

# గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ సేవలు



అమీనాబాద్‌లో రోగులకు సేవలందిస్తున్న సిబ్బంది



లుక్కురులో వైద్య సేవలందిస్తున్న వైద్యాధికారి ప్రతాప్, సిబ్బంది

ముంచంగిపుట్టు: వ్యక్తిగత పరిశుభ్రత తప్పకుండా పాటిస్తే వ్యాధులు దరిచేరవని లబ్బూరు వైద్యాధికారి ప్రతాప్ అన్నారు. మండలంలో గల పనసపుట్టు పంచాయతీ లుక్కురు గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు అందించారు. ఇంటింటికి వెళ్లి రోగుల వివరాలు సేకరించి, వైద్యం అందించారు.అనంతరం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి, 56 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రతాప్ మాట్లాడుతూ రానున్న వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తాగాలని సూచించారు. ఎండలో వెళ్లే వారు గొడగు వినియోగించాలన్నారు. పండ్లరసాలు, మజ్జిగ, కొబ్బరి నీరు తాగడం మంచిదన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది తులసిరావు, కిషోర్, భాగ్యవతి, కృష్ణవేణి, గణపతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని అమీనాబాద్‌లో బుధవారం జరిగిన ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరంలో 72 మందికి వైద్య పరీక్షలు చేసినట్టు జడ్డంగి పీహెచ్‌సీ వైద్యాధికారి నాగార్జున్ తెలిపారు. ఆరుగురు బాలింతలు, నలుగురు గర్భిణులను పరీక్షించి, మందులు అందజేశామన్నారు. హెచ్‌వీ చిన్నయమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ కుమారి, సిబ్బంది పద్దరాజు, ఏఎన్ఎం మల్లేశ్వరి, ఆశ వెంకటలక్ష్మి, 104 సిబ్బంది పాల్గొన్నారు.

# పక్కాగా ఎన్నికల నియమావళి అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రఫీజాన్

ముంచంగిపుట్టు: స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో తహసీల్దార్ రఫీజాన్ ఆధ్వర్యంలో ఎన్నికల సెక్టోరల్ అధికారులు, రూట్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లపై పలు సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రఫీజాన్ మాట్లాడుతూ మండలంలోని 50 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయలు కల్పించాలన్నారు. కేంద్రాల వద్ద వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, తాగునీరు, మరుగుదొడ్లు, టెంట్లు, కుర్చీలు, ఫ్యాన్లు, విద్యుత్ సదుపాయం కల్పించాలని, ఎన్నికల సమయంలో సమస్యాత్మక గ్రామాల్లో 24 గంటల ముందుగానే పోలీసులు ప్రత్యేక బదోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఎస్ఐ రవీంద్ర, ఏటీడబ్ల్యూవో స్వర్ణలత, ఎంఈవో కృష్ణమూర్తి, ఏవో శ్రీనివాస్ బాబు, పీఆర్ ఏఈఈ గోపాలకృష్ణ, సీడీపీవో వరహాలమ్మ, ఆర్ఐ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు



ముంచంగిపుట్టులో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు



వీఆర్‌పురంలో పరీక్షను పరిశీలిస్తున్న తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్

ముంచంగిపుట్టు: మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలో రెండు, జోలాపుట్టులో ఒక పరీక్ష కేంద్రంలో పరీక్షలు జరిగాయి. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. మొత్తం మూడు పరీక్ష కేంద్రాల్లో 455 మందికి గాను 423 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్టు అధికారులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పూర్తి స్థాయిలో గస్తీని నిర్వహించడంతో పది పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

రాజవొమ్మంగి: మండలంలోని నాలుగు కేంద్రాల ద్వారా పది పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిసినట్టు ఎంఈవో సూరయ్యరెడ్డి తెలిపారు. ఆఖరి రోజు పరీక్షకు 454 మందికి గాను 442 మంది విద్యార్థులు హాజరైనట్టు పేర్కొన్నారు.

వీఆర్ పురం : మండలంలోని రెండు పరీక్ష కేంద్రాల్లో జరిగిన పదో తరగతి పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయి. వీఆర్ పురం జెడ్పీ హైస్కూల్, సున్నంవారిగూడెం ఏహెచ్ఎస్ రీక్ష కేంద్రాలను తహసీల్దార్ సయ్యద్ మౌలానాఫాజిల్ పరిశీలించారు.

# ఓటు హక్కుపై అవగాహన



డొక్కపాలెంలో స్థానికులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ నాగమణి



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ నజీముల్లాషా

చింతూరు: రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని చింతూరు తహసీల్దార్ నజీముల్లాషా అన్నారు. చింతూరు, ఎర్రంపేటలో బుధవారం ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అందరూ ఓటింగ్‌లో విధిగా పాల్గొనాలని సూచించారు. ఓటు వేయడం అందరి బాధ్యతని, అందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు.సెక్టోరల్, బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు.

అడ్డతీగల: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తహసీల్దార్ పి.నాగమణి అన్నారు. అడ్డతీగలలోని బస్ కాంప్లెక్స్, డొక్కపాలెం, ఎల్లవరం గ్రామాల్లో ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణాధారం వంటిదన్నారు. ఓటేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ఎన్నికల సమయంలో హక్కుని ఉపయోగించుకోవాలన్నారు. సంబందిత విఆర్వోలు,గ్రామకార్యదర్శులు,ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు తప్పని సరిగా వినియోగించుకోవాలని తహసీల్దార్ టి.రామకృష్ణ అన్నారు. మండలంలో డీగ్రి కళాశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి బుధవారం ఓటర్ల చైతన్యం కోసం అవగాహన ర్యాలీ, అక్షరాలతో కుడిన మానవహారాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



చింతపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దార్ రామకృష్ణ, అధికారులు

## భక్తిశ్రద్ధలతో గౌరీపరమేశ్వరుల విగ్రహ ప్రతిష్ట



పంచలోహ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

అనకాపల్లి: స్థానిక పెరుగు బజార్ జంక్షన్ కుంచావారి గౌరీపరమేశ్వరుల పంచలోహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పంచలోహ విగ్రహాన్ని రథంపై ఊరేగించారు. గౌరీపరమేశ్వరుల ఆలయం వద్ద విఘ్నేశ్వరపూజ, శుద్ధపుణ్యాహవచనం, సకలదేవత మండపారాధన, రుద్రహోమం, జలాధివాసం, క్షీరాధివాసం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తోటాడలో 9న భావనారుషి, భద్రావతిల కళ్యాణం



కల్యాణ ఉత్సవం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మునగపాక : తోటాడలో పురాతన శ్రీ భావనారుషి కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో వచ్చేనెల 9న భావనారుషి, భద్రావతిల కల్యాణం ఘనంగా నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పద్మశాలీ సేవాసంఘం ఆధ్వర్యంలో బుధవారం ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్తలు దొడ్డి త్రినాథ్, సన్యాసిరావు, తాతబ్బాయిలు మాట్లాడుతూ తమ పూర్వీకుల నుంచి ఉగాది పర్వదిన సందర్భంగా కల్యాణం నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపా రు. ఆరోజు రాత్రి 7 గంటలకు ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక మండపంపై ఉంచి కల్యాణోత్సవం జరిపిస్తామన్నారు. అదేరోజు ఉదయం 6 గంటల నుంచి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగిస్తారన్నా రు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. కమిటీ సభ్యులు గెడ్డం బాబూరావు, సూరిశెట్టి నమశ్శివాయ, నూకలక్ష్మి, నారాయణ, సూరిబాబు, రమణ, కుమార్‌రాజా, ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఐదు నాటు తుపాకీల అప్పగింత



ఎస్ఐ మనోజ్‌కుమార్‌కు నాటు తుపాకులను స్వచ్ఛందంగా అప్పగించిన గిరిజనులు

పెదబయలు:పెదబయలు పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం ఐదు నాటు తుపాకీలను స్వచ్ఛందంగా తీసుకొచ్చి అప్పగించినట్టు ఎస్ఐ పులి మనోజ్ కుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా ఉత్తర్వుల మేరకు మండలంలో అన్ని పంచాయతీల్లో అవగాహన కల్పించామన్నారు. ఇందులో భాగంగా పెదకోడాపల్లి పంచాయతీ కోడాపుట్టు గ్రామానికి చెందిన కొర్రా చిట్టిబాబు, కొర్రా రామారావు, వంజే సంజీవరావు, గల్లేలి రాజబాబు, గల్లేలి బాబూరావులు ఐదు నాటు తుపాకులను స్వచ్ఛందంగా అందజేశారన్నారు. మండలంలో ఇంకా ఎవరి వద్ద నాటు తుపాకులు ఉన్నా స్వచ్ఛందంగా తీసుకుని అందజేయాలని కోరారు. ఇప్పటి వరకు మొత్తం పది నాటు తుపాకులు స్వచ్ఛందంగా అందజేశారని ఎస్ఐ తెలిపారు.

## నేడు గ్రామాల్లో ఎమ్మెల్యే , ఎమ్మెల్సీల పర్యటన

రంపచోడవరం / మారేడుమిల్లి : రంపచోడవరం , మారేడుమిల్లి మండలాల్లో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని తోట రాజేశ్వరరావు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మారేడుమిల్లి మండలం దొరచింతలపాలెం, ఈతకోట, తాడేపల్లి పంచాయతీలో మధ్యాహ్నం 3 గంటల నుండి రంపచోడవరం మండలంలో బూసిగూడెం, రంప పంచాయతీలు ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొంటారని పేర్కొన్నారు.

గంగవరం : మండలంలోని ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ అనంతబాబు పాల్గొంటారని పార్టీ నాయకుడు తోట రాజేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మోహనాపురం గ్రామంలో మధ్యాహ్నం 3 గంటలకు , సాయంత్రం 4.15 గంటలకు బర్రిమామిడి గ్రామంలో , సాయంత్రం 5.30 గంటలకు మర్రిపాలెం గ్రామంలో, సాయంత్రం 6.45 గంటలకు ఎండపల్లి గ్రామంలో, రాత్రి 8.00 గంటలకు జడేరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ అనంతబాబు పాల్గొంటారని తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధుల, నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, చైర్మన్లు తదితరులు హాజరుకావాలని కోరారు.

# నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు



ముల్కాయిపుట్టులో గ్రామస్తులతో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం



రాముల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



కుంతుర్ల పంచాయతీలో గ్రామస్తులతో మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరావు, నాయకులు

హుకుంపేట: నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలని అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం కోరారు. మేము సిద్ధం ..మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా మండలంలోని బి.బొడ్డాపుట్టు పంచాయతీ బందమామిడి, బొడ్డాపుట్టు, పొట్టువలస, డబ్బగరువు, బొర్రమామిడి, ముల్కాయిపుట్టు, ఎర్రగొప్పు గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమం, చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం, ప్రతి ప్రాంతం అభివృద్ధి లక్ష్యంతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల సుపరిపాలన అందించారన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థిగా తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. పేదల తలరాతలు మారేందుకు మరింత సంక్షేమాభివృద్ధి కోసం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కే.రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్.కొండలరావు, నాయకులు సింహాచలం, మహేష్, రాంబాబు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని కుంతుర్ల పంచాయతీ గొలుగొండ, లుగసరిపుట్టు, గుల్లేలు పంచాయతీల్లో మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు ఆధ్వర్యంలో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కుంతుర్ల పంచాయతీ గతంలో వచ్చేందుకు అవస్థలు పడేవారమని, జగనన్న ప్రభుత్వంలో పంచాయతీ కేంద్రంతో పాటు 26 గ్రామాలకు రహదారు నిర్మాణం జరిగినట్టు గ్రామస్తులకు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు సార్లు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు అందరూ అండగా నిలవాలని కోరారు. కుంతుర్ల, కిముడుపల్లి సర్పంచ్‌లు వంతాల చిన్నారావు, కొర్రా సుధారాణి, మాజీ జెడ్పీటీసీ జర్సింగి గంగాభవానీ, మాజీ సర్పంచ్ కొర్రా అనిత, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆర్.ధనలక్ష్మీ, నాయకులు లక్ష్మణరావు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని కించాయిపుట్టు పంచాయతీ రాములు, వర్మగుమ్మి, గడ్డిబంధ గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు ఆధ్వర్యంలో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థిగా తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థిగా మత్స్యలింగలను గెలిపించాలని అభ్యర్థించారు. సంక్షేమ పాలన అందించిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు అందరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. సర్పంచులు రమేష్, బాబూరావు, ఎంపీటీసీ గణపతి, జేసీఎస్ మండల కన్వీనర్ కొండలరావు, నాయకులు సన్యాసిరావు, సుందరరావు, రాంప్రసాద్, సాధురాం, జగబంధు, తిరుపతిరావు, దాసు, పులిరాజు, జగన్నాథం, అర్జున్, బాబురావు, పిత్‌బాష్ తదితరులు పాల్గొన్నారు.